నేటి దినపత్రిక

# సూర్య


ఉత్తరాంధ్ర

శుక్రవారం 10-1-2025 పేజీలు 6

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం

## ఆలస్యమైనా.. చివరకు న్యాయమే గెలిచింది

### సివిల్ కేసుల్లో పోలీసుల అతిని కళ్లెం వేస్తూ చోడవరం జిల్లా కోర్టు తీర్పు -బాధితుడుపైనే క్రిమినల్ కేసు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు -అప్పటి డీఎస్పీ, ఎస్ఐలపై చర్యలకు డీజీపీకి ఆదేశాలు




**అనకాపల్లి, జనవరి 9, మేజర్‌న్యూస్**

సమాజంలోని న్యాయ, అన్యాయాల విషయంలో ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది అనేది చాలా సందర్భాల్లో రుజువైంది. దానిని నిజం చేస్తూ ఇటీవల చోడవరం జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు సంచలనంగా మారింది. ఇద్దరు వ్యక్తులు లేదా కుటుంబాల ఆస్థి తగాదాలు, భూ తగాదాలను సివిల్ డిస్ప్యూట్లు అని అంటారు. సాధారణంగా ఇటువంటి సివిల్ కేసులను ఆయా పార్టీలు లేదా ప్రజలు కోర్టు పరిధిలో పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. కానీ ఇటీవల పోలీసుల అతి కారణంగా సివిల్ కేసులు చాలా వరకూ పోలీసు స్టేషన్ల వద్ద చతికిల బడుతున్నాయి. ప్రతి బలహీనుడు వెనుక ఒక బలవంతుడు ఉంటాడు అనేది సినిమా డైలాగ్ కానీ నిజ జీవితంలో ప్రతి బలవంతుడి వెనుక ఒక పోలీస్ ఉంటాడని నిరూపిస్తూ బలహీనుడని బలవంతంగా ఒప్పించి చాల వరకు సెట్టిల్మెంట్లు చేసేస్తున్నారు. స్థిర, చర ఆస్తుల విషయంలో గొడవలు పడకుండా ఉండేందుకు అనే సాకుతో పోలీసులు ఇరుపార్టీలను స్టేషన్లకు పిలిపించి సామ, వేద, దండోపాయాలు ఉపయోగించి సెట్టిల్మెంట్ల పంథా కొనసాగిస్తున్నారు. ఫలితంగా సివిల్ కేసుల్లో పోలీసుల పాత్ర అతిగా దర్శనం ఇస్తుంది. అయితే ఇటీవల ఇటువంటి ఒక సివిల్ కేసులో పోలీసుల జోక్యంపై చోడవరం జిల్లా కోర్టు సీరియస్ అయ్యింది. చోడవరంలోని తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు( ఫాస్ట్ ట్రాక్ కోర్టు) జడ్జి కె రత్న కుమార్ గత నెల అనగా డిసెంబర్ 10 వ తేదిన ఈ తీర్పును వెలువరించారు. తునికి చెందిన వ్యాపారవేత్త అయ్యప్ప రాజు ప్రతివాదిగాను, గోవాడ పంచాయతీకి చెందిన పుతి కోటేశ్వరరావు అను రాజకీయ నాయకుడు వాదిగా ఉన్న సివిల్ కోర్టు కేసులో వాదియైన పుతి కోటేశ్వరరావు ప్రభావంతో చోడవరం పోలీస్ స్టేషన్లో సివిల్ కేసు సీసీ నంబర్ 32/2006 నిమిత్తం క్రిమినల్ కేసు నమోదు చేయగా కోర్టు ఈ చర్యను తీవ్రంగా తప్పుబట్టింది. క్రిమినల్ కేసులను అనవసరంగా నమోదు చేయడంతో సివిల్ కేసులపై ఒత్తిడి తెచ్చే విధానాన్ని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. పోలీసుల తప్పుడు చర్యలను ఖండిస్తూ, అప్పటి అనకాపల్లి డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు(డీఎస్పీ), చోడవరం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. సివిల్ కేసుల పరిష్కారం కోసం క్రిమినల్ కేసులను ఉపయోగించడం అశాశ్వతం అని కోర్టు స్పష్టం చేసింది.

## బీసీ, అగ్రవర్ణాల పేదలకు స్వయం ఉపాధి పథకాలు

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జనవరి 9, మేజర్ న్యూస్**

జిల్లాలోని దారిద్ర్య రేఖకు దిగువనున్న వెనుకబడిన తరగతులు, అగ్రవర్ణాల్లోని పేదల అభివృద్ధి కొరకు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్ల స్థాపన, జెనరిక్ ఫార్మసీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 ఆర్థిక సం.రంలో 21 నుంచి 60 ఏళ్ల వయసు ఉండి, దారిద్ర్య రేఖకు (బీపీఎల్) దిగువనున్న వెనుకబడిన తరగతులు, అగ్రవర్ణాల్లోని పేదలు ( కమ్మ, రెడ్డి, ఈ.బి.సి, క్షత్రియ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ) అభివృద్ధి కొరకు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుకు, డి-ఫార్మసీ, బి-ఫార్మసీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత జెనరిక్ ఫార్మసీల ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలను అర్హత మేరకు కేటాయించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వెనుకబడిన మిగతా 2లో

## దుకాణాల్లో 'సే నో టు ప్లాస్టిక్' స్టిక్కర్లను అతికించిన 'గ్రేటర్' కమిషనర్



**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్**

విశాఖను ప్లాస్టిక్ ఫ్రీ సిటిగా తీర్చిదిద్దడమే ప్రధమ లక్ష్యమని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన జీవీఎంసీ జోన్-3 పరిధి వార్డు 27లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగానున్న సాయి కృష్ణ పార్లర్ దుకాణంలో 'సే నో టు ప్లాస్టిక్' స్టిక్కర్ ను వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, జివిఎంసి అధికారులతో కలిసి అతికించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ మహమ్మారిని ఈ నగరం నుండి తరిమి వేయడమే ప్రధమ కర్తవ్యంగా విశాఖ నగరం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను జనవరి 1వ తేది నుండి నిషేధించడమైనదని, ఆ దిశగా ప్రజలకు, వినియోగదారులకు, ఉత్పత్తి, అమ్మకం, సరఫరాదారులకు అవగాహనపరుస్తూ, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. విశాఖ నగరం లో వ్యాపార లైసెన్సులు కలిగిన 50 వేల దుఖాణాలలో, వాణిజ్య సముదాయాలలో "సే నో టు ప్లాస్టిక్" అనే స్టిక్కర్లను గురువారం 598 సచివాలయాల పరిధిలో గల అందరు వార్డు కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, ఎస్.హెచ్.జి మహిళల ద్వారా సమూహంగా దుఖాణాలలో ఒకేసారి అతికించే కార్యక్రమం చేపట్టడమైనదన్నారు. ఈ సందర్భంగా సాయి క్రిష్ణ పార్లర్ నందు సే నో టు ప్లాస్టిక్ స్టిక్కర్ ను అతికించిన అనంతరం కమీషనరు జూమ్ యాప్ ద్వారా వార్డు కార్యదర్శులతో మాట్లాడుతూ గురువారం నుండి సంక్రాంతి లోగా అన్ని దుఖాణాలలో ఈ స్టిక్కర్లను అతికించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని కొనుగోలు దారులకు దుఖాణాల యజమానులు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం "ఐ సపోర్టు ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్", " సే నో టు ప్లాస్టిక్" అనే నినాదంతో ఏర్పాటు చేసిన ర్యాలీలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జివిఎంసి యుసిడి విభాగం సిబ్బంది తదితరులుతో కలసి పాల్గొని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత విశాఖ నగర అభివృద్ధికి ప్రజలందరు సహకరిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు బదులుగా నగరం లో విరివిగా లభిస్తున్న ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో 3వ జోనల్ కమీషనరు కె.శివప్రసాద్, ఎ.ఎమ్.ఒ.హెచ్. బి.ప్రసాదరావు, ఎపిడి రాము, ఆర్పీలు, ఎస్.హెచ్.జి మహిళలు, జూమ్ యాప్ నందు అన్ని సచివాలయాల పరిధిలో గల అందరు వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

### 253 మంది పురుష అభ్యర్ధులు దేహదారుఢ్య పరీక్షలలో అర్హత -వాయిదా కారణంగా హాజరు కాలేని అభ్యర్థులు జనవరి 11న హాజరు కావాలి : జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, జనవరి 9, మేజర్‌న్యూస్**

పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా గురువారం నాడు పురుష అభ్యర్థులు 253 మంది అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించారని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి, తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు కానిస్టేబుల్ నియామక పక్రియ లో భాగంగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన పురుష అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి పరీక్షలు ఎచ్చెర్ల ఆర్మ్ రిజర్వ్ పోలీసు మైదానంలో దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్,ఇతర సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో పకడ్బందీగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. గురువారం 638 మంది అభ్యర్దులు హాజరు కావలసి ఉండగా ఇందులో 400 మంది అభ్యర్దులు దేహ దారుఢ్య పరీక్షలకు హజరయ్యారు. వీరిలో 253 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. వీరందరికీ గురువారం ఉదయానికి ప్రణాళిక బద్ధంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ కొలత,1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు సకాలంలో పకడ్బందీగా దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహణ పూర్తి మిగతా 2లో

## ఆకులతంపరలో అక్రమ ఇసుక త్రవ్వకాలను అడ్డుకొన్న కలమట

**కొత్తూరు, జనవరి 9, మేజర్న్యూస్**



కొత్తూరు మండలం ఆకులతంపర ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక త్రవ్వకాలను జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ అడ్డుకొన్నారు. గురువారం కలమట ఆకులతంపర ఇసుక ర్యాంపు ను ఆకస్మికంగా తనికీచేశారు.ఆ సమయం లో రెండు భారీ ప్రోక్లీనర్ల తో ఇసుక త్రవ్వకాలు జరుపు తున్నారు. వంశధార నదీ గర్భంలో రెండు భారీ యంత్రాలతో ఇసుక త్రవ్వి నదీ గర్భంలో సుమారు పది భారీ లారీలకు లోడింగ్ చేస్తున్నారు. వంశధార నడిబొడ్డున భారీ ప్రోక్లీనర్లతో త్రవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందా అని నిర్వాహకులకు కలమట ప్రశ్నించారు. వారు లేవని సమాధానం చెప్పగా, అనుమతి లేనప్పుడు



ఎలా త్రవ్వుతారని చెప్పగా వారు మౌనంగా ఉండిపోయారు. అదే సమయంలో తహసీల్దార్ రవికృష్ణ కో కలమట వెంకట రమణ ఫోన్ చేసి భారీ ప్రొ క్లేనర్ల త్రవ్వుతున్న సమాచారం తెలియ చేశారు. ఐతే వీఆర్వో కు పంపిస్తానని ఫోన్ సమాధానం ఇవ్వగా కలమట తహసీల్దార్ రవికృష్ణ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వచ్చి త్రవ్వకాలు జరుపుతున్న ప్రొక్లీనర్లు సీజ్ చేయాలని అన్నారు. ఒకవేళ సీజ్ చేయక పోతే జిల్లా కలెక్టర్ ధ్రుష్టికి తీసుకొని వెళ్తానని చ్చరించారు. నదీ గర్భంలో రోడ్లు వేసి అక్రమ త్రవ్వకాలు జరుపుతున్నా రెవిన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు,

## అధికారులు గైర్హాజరుతో... పాలకవర్గ సభ్యులు బహిష్కరణ



**అరకులోయ, జనవరి 9, మేజర్ న్యూస్:**

మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం పట్ల ఆ సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ పాలకవర్గ సభ్యులు బహిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పనులను సమీక్షించేందుకు గురువారం నిర్వహించతలపెట్టిన సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కాకపోవడాన్ని నిరసిస్తూ ఎంపీపీ,ఎంపీటీసీలు,గ్రామపంచాయతీ సర్పంచులు మూకుమ్మడిగా ఈ సమావేశం నుంచి నిష్క్రమించారు. గత నెల13వ తేదీన నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది.కోరం లేక వాయిదా పడిన ఈసమావేశాన్ని ఈనెల 9వ తేదీన నిర్వహించడానికి ఎంపీడీవో ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశానికి అవసరమైన సమాచారంతో అధికారులందరూ విధిగా హాజరు కావాలని కోరుతూ ఎంపీడీవో సమాచారం పంపారు. అయినప్పటికీ మిగతా 2లో

## అధికారులు గైర్హాజరుతో...

(మొదటి పేజీ తరువాయి)

ఐదుగురు అధికారులు మినహా ఇతర శాఖలకు చెందిన అధికారులు ఎవరూ కూడా సమావేశానికి హాజరు కాలేదు.దీంతో అధికారులు లేని సమావేశం ఎందుకని స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజును పెదలబుడు,అరకులోయ టౌన్షిప్ ఎంపీటీసీలు దురియా. ఆనంద్ కుమార్, ఎల్బి.భీమరాజు, శత్రు గున్, బొండం, బస్కీ,మాదల, గన్నెల గ్రామపంచాయతీ సర్పంచులు దురియా భాస్కరరావు, పాడి.రమేష్, శ్రీనివాస రావు, బూర్జబారికి. బొజ్జయ్య ప్రశ్నించారు. అధికారులు లేని సమావేశం, సమస్యలు పరిష్కారం కాని సమావేశాన్ని బహిష్కరించాలంటూ పెదలబుడు, అరకులోయ టౌన్షిప్ ఎంపీటీసీలు ఎల్.బి.భీమరాజు, దురియా. ఆనంద్ కుమార్ పిలుపునివ్వడంతో మిగిలిన ఎంపీటీసీలు,సర్పంచులు,ఎంపీపీ సమావేశ మందిరం నుంచి బయటకు వచ్చేసారు. మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన పాలకవర్గ సభ్యులందరినీ ఎంపీడీవో సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ సభ్యులందరూ పట్టువిడువక సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవోను పట్టుబట్టారు.ఈ నేపథ్యంలో ఎంపీపీ రంజపల్లి.ఉషారాణి చాంబర్లో పాలకవర్గ సభ్యులు కూర్చొని అధికారుల గైర్హాజరు సంఘటనపై ప్రభుత్వ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు దురియా.ఆనంద్ కుమార్, ఎల్.బి.భీమరాజు, శత్రుగున్, సర్పంచులు పాడి.రమేష్,దురియా.భాస్కరరావు,శ్రీనివాసరావు, బూర్జబారికి బొజ్జయ్య విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి మండల సర్వసభ్య సమావేశంలో ఇదే తంతు జరుగుతోందని విమర్శించారు.అధికారులు సమావేశానికి గైర్హాజరవుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని సభ్యులు ఆరోపించారు. తాము ఎంపీటీసీలు,సర్పంచులుగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క ప్రజా సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అడిగే నాధుడు లేక,నిలదీసే వ్యక్తులు కరువవ్వడంతో అధికారులు ఆడిందే ఆట,పాడిందే పాట అనే విధంగా ఇక్కడి వ్యవహారం కొనసాగుతోందని వారు వాపోయారు.ఇప్పటికైన అధికారుల తీరులో మార్పు రాకుంటే వారి వ్యవహార శైలిపై నిరసన వ్యక్తం చేస్తూ ఉద్యమిస్తామని ఎంపీటీసీలు,సర్పంచులు హెచ్చరించారు. జంప్ పరీక్షలు సకాలంలో పకడ్బందీగా దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహణ పూర్తి జరిగింది. జనవరి 8, జరగవలసిన దేహ దారుఢ్య పరీక్షలు వాయిద పడిన నేపథ్యంలో ఆ దినం హాజరు కాలేని పురుష అభ్యర్థులు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వారు సూచనల మేరకు జనవరి 11వ తేది ఉదయం యదావిధిగా కాల్ లెటర్ లో తెలిపిన అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించిన ఒక సెట్టు జిరాక్స్ కాపీలు తో హాజరుకావాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు.

## పంట మార్పిడి విధానంతో పలులాభాలు

### జిల్లా ప్రకృతి వ్యవసాయం డిపిఎం పి షణ్ముఖరాజు వెల్లడి

### 15 మండలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో కార్యక్రమాలు

గరుగుబిల్లి ,జనవరి 9, మేజర్ న్యూస్: పంట మార్పిడి విధానం వల్ల రైతులు పలు లాభాలు పొందవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ పి షణ్ముఖరాజు అన్నారు. మండలం లోని పిట్టలమెట్ట గ్రామంలో రెడ్డి లక్ష్మునాయుడు వ్యవసాయ క్షేత్రంలో (ఆర్ డి ఎస్)లో బాగంగా రబీలో పలు పంటలు పరిశీలన చేశారు.ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వరి పంట అయిన తర్వాత రభీ సీజన్ లో ఆర్డీఎస్ లో భాగంగా ప్రధానం పంట పెసర విత్తనాలు 80 శాతం మిగిలిన 20 శాతం అంతర పంట లైన కొమ్ముశెనగలు, తోటకూర, గోంగూర, కట్టెజను%శీ%లు, ముల్లంగి, బెండ, చిక్కుడు ,మొదలగు పంటలు వేయాలన్నారు. ఈపంటలు వేయ దం వల్ల అవి పెరిగి పెద్దవి అయి కుటుంబ అవసరాలు తీర్చుకోవడం తోపాటు మిగిలిన పరిమాణం విక్రయించుకోవచ్చన్నారు. పంటలలో వైవిధ్యం పెంపొందించడం జరుగు తుందని భూమిని పచ్చగా ఉంచడం తోపాటు నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పంట మార్పిడి విధానం పాటించడం వలన పంటలు దిగుబడితోపాటు ప్రకృతిని, భూమాతను పరిరక్షించ డం జరుగుతుందన్నారు. జిల్లాలోని 15 మండలాల్లో ఈవిధమైన కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుంద న్నారు.ఈకార్యక్రమంలో అర్ లక్ష్మ%శీ% నాయుడు , దత్తి వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ, అగ్రవర్ణాల పేదలకు..

(మొదటి పేజీ తరువాయి)

తరగతుల స్వయం ఉపాధి పథకంలో భాగంగా స్లాబ్-1, 2, 3 కింద 1221 యూనిట్ల స్థాపనకు లక్ష్యాలు నిర్దేశించినట్లు చెప్పారు. ఇందులో యూనిట్ విలువ రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలు ఉండగా, 50 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంక్ రుణం ఉంటుందని, గరిష్టంగా రూ. 75 వేల నుంచి రూ. 2లక్షలు సబ్సిడీ లభిస్తుందన్నారు.

అదేవిధంగా వెనుకబడిన తరగతుల జెనిరిక్ ఫార్మసీల ఏర్పాటు కొరకు యూనిట్ విలువ రూ.8 లక్షలు చొప్పున 25 యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యం కాగా, అందులో ఒక్కో యూనిట్ ధరలో రూ.4 లక్షలు సబ్సిడీ, రూ.4 లక్షలు బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. అగ్రవర్ణాల్లోని పేదల స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా ఈబీసీ 6 యూనిట్లు, బ్రాహ్మణులకు 5 యూనిట్లు, క్షత్రియ ఒక యూనిట్ వెరసి 12 యూనిట్లను స్థాపించుటకు చర్యలు చేపట్టడమైందని అన్నారు. అదేవిధంగా జెనిరిక్ ఫార్మసీలో ఈబిసి, బ్రాహ్మణులు ఒక్కో యూనిట్ చొప్పున రెండు యూనిట్ల ఏర్పాటుకు నిధులు అందజేయనున్నట్టు వివరించారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ , వెన్నెలను పెన్నులు పంపిణీ

### పంపిణీ చేసిన హెచ్ఎం కంచుమోజు రామ్మోహనరావు....

### చిలకాం పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణీ

### పాల్గొన్న ఉపాధ్యాయులు మర్రాపు మహేష్, గంట రాజశేఖర్ నాయుడులు

గరుగుబిల్లి, జనవరి 9 ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిలకాము గ్రామములోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు దుప్పట్లు తో పాటు నోట్ బుక్స్ ,పెన్నులను పంపిణీ చేశారు. ఈమేరకు దుప్పట్లు తో పాటు నోట్ బుక్స్, పెన్నులను, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కంచుమోజు రామ్మోహనరావు ఉపాధ్యాయులు మర్రాపు మహేష్, గంట రాజశేఖర్ నాయుడులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ప్రధానోపా ధ్యాయులు కంచుమోజు రామ్మో హనరావు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు పాఠశాల కు అటు గ్రామానికి మంచి పేరు తీసు కురావాలని పేర్కొన్నారు. అదే విధంగా ప్రస్తుతం పంపిణీ చేసిన నోట్ బుక్స్, పెన్నులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.



## కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. జనవరి 8, జరగవలసిన దేహ దారుఢ్య పరీక్షలు వాయిద పడిన నేపథ్యంలో ఆ దినం హాజరు కాలేని పురుష అభ్యర్థులు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వారు సూచనల మేరకు జనవరి 11వ తేది ఉదయం యదావిధిగా కాల్ లెటర్ లో తెలిపిన అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించిన ఒక సెట్టు జిరాక్స్ కాపీలు తో హాజరుకావాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు.

## స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం

### ఇద్దరు పిల్లలుకు 40వేలు రూపాయలు ఫిక్స్ డిపాజిట్



గొలుగొండ మేజర్ న్యూస్. ఆకస్మికంగా బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి పూర్వపు విద్యార్థులు అండగా నిలిచి పలువురికి ఆదర్శంగా నిలిచారు. గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో 1995- 96 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న లక్కోజు అప్పలాచారి ఇటీవల ఆకస్మికంగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తన తోటి స్నేహితులందరూ 40 వేల రూపాయలు సేకరించి అప్పలాచారి ఇద్దరు కుమార్తెలు పేరుపై పోస్టల్ ఆఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేసి కుటుంబ సభ్యులకు బాండ్లను అప్పగించారు. స్నేహితుడు చనిపోయిన కుటుంబానికి అండగా నిలిచిన పూర్వపు విద్యార్థులును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి సత్యనారాయణ, లాలం అప్పలనాయుడు, ఊడ రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మానవతా విలువలతో కూడిన విద్య శ్రీ సత్య సాయి విద్యా విహార్ స్వంతం

12




### ఏపీ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ కుత్తమ లక్ష్మణ

పలాస జనవరి 9 మేజర్ న్యూస్:మానవతా విలువలతో కూడిన విద్య శ్రీ సత్య సాయి విద్యా విహార్ పాఠశాల స్వంతమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ కుత్తమ లక్ష్మణ అన్నారు.పలాస మండలం రామకృష్ణాపురంలో గల శ్రీ సత్యసాయి విద్యా విహార్ లో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.శ్రీ సత్యసాయి విద్యా విహార్ పాఠశాల చిన్నారులకు భోగిపండ్లు పోయుటభోగి మంట,పొంగలి తయారు, గంగిరెద్దుల నృత్యం,అంటిక్ షో - అతి పురాతన వస్తు ప్రదర్శన,రంగవల్లి పోటీలు, విద్యార్థిని విద్యార్థులచే సనాతన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ కుత్తుమ లక్ష్మణ్,గురుదాసు పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కుత్తమ రూపవతి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మణ మాట్లాడుతూ సనాతన సంప్రదాయాలు సన్నగిల్లి తున్న నేటి తరుణంలో ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ.. మానవతా విలువలతో కూడిన చక్కటి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఇటువంటి స్కూల్ శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యంగా తమ పంచాయతీలో ఉండడం ఎంతో ఆనంద దాయకగా ఉందని, అంతే కాక ఇక్కడి విద్యార్థులుకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి,ఉప అధ్యక్షులు తాళాసు శ్రీను,కార్యదర్శి మల్లా శరత్ బాబు, లింగరాజు,




ఉపాధ్యాయులు మురళి, అనుదీప్,సాంబమూర్తి,గీతానంద్, జయదేవ్, మౌనికా, దాలేటి లావణ్య కృష్ణ ,విద్యార్థుల తల్లిదండ్రులు, పలాస కన్వీనర్ జగదీష్ తోపాటు జిల్లా నలుమూలలో గల శ్రీ సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## సంకల్పంతో శ్రమిస్తే ఉత్తమ ఫలితాలు



పలాస జనవరి 9 మేజర్ న్యూస్:విద్యార్థులు బలమైన సంకల్పంతో శ్రమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలరని, ఇందుకు సమయపాలన కూడా అవసరమని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి (డీవీఈవో) ఎస్.తవిటినాయుడు విద్యార్థులతో అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా గ్రేడులుగా విభజించిన తీరును ఆయన పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన బోధనతో సి,బి గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి,ఏజీఎంసీ బాడ వెంకటమోహన్, గ్రంథాలయశాస్త్ర అధ్యాపకుడు పి.చిరంజీవులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులతో మంచినీటి బోరు ఏర్పాటు

### సర్పంచ్ కసిపల్లి అప్పారావు

గొలుగొండ మేజర్ న్యూస్. గ్రామపంచాయతీ నిధులతో గొలుగొండ స్మశానం దారిలో ప్రజల సౌకర్యార్థం మంచినీటి బోరును ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ కసిపల్లి అప్పారావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్మశానం ప్రాంతంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా నేపథ్యంలో ఈ మంచినీటి బోరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మాజీ ఎంపీపీ కే లక్ష్మీనారాయణ మాజీ ఎంపీటీసీ గంధం ఈశ్వరరావు స్కూల్ కమిటీ చైర్మన్ కుందేటి పట్టాలు ఏఐఎం పోలీస్ బ్యూరో సభ్యులు సర్మాండ వీరబాబు సీనియర్ నాయకులు బుర్ర రాజబాబు కొమరోలు చిన్న చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మేలుకొలుపుల సమ్మేళనం



<u>మునగపాక మేజర్ న్యూస్ :</u>

మండలంలో చూచుకొండ గ్రామంలో గురువారం ఉదయం 5 గంటల నుండి మేలుకొలుపుల బృందాల సమ్మేళనం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనంలో 12 గ్రామాల నుండి మేలుకొలుపుల బృందాలు నుండి సుమారు 600 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ స్వయంసేవక్ అనకాపల్లి జిల్లా సద్భావనా ప్రముఖ్ పార్థసారథి పాల్గొని మాట్లాడుతూ మేలుకొలుపులు సంక్రమాణ ంలోఎందుకు చేయాలి, దాని వలన ఉపయోగాలు గురించి తెలియజేశారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ గంగాధర్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా జరుగుతున్న పనులు, జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న మేలుకొలుపు ముగింపు కార్యక్రమాలు, విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం కార్యక్రమాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అల్పాహారం చూచుకొండ గ్రామ ప్రజలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం జగన్నాధపురం, మెల్లిపాక, చూచికొండ, గణపర్తి, పరవాడపాలెం, మేలుకొలుపు బృందాలు,బిసిటి కమ్యూనిటీ ఆర్గనైజర్ నాయుడు, జిల్లా ధర్మ ప్రచార క్ శ్రీను, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ వీర మహేష్, గ్రామ పెద్దలు, భజన బృందాల గురువులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల ఎన్డీఏ వైఖరి మార్చుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన




పార్వతీపురం రూరల్ జనవరి 9 (మేజర్ న్యూస్): కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రచించిన అంబేద్కర్ పట్ల అవమానిస్తున్న ధోరణి వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని మోహన్ రావు అన్నారు.జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం నర్సిపురం గ్రామపంచాయతీలో గురువారం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహము వద్ద నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ రచయిత అంబేద్కర్ అవమానించడం విచారకరమన్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల అధ్యక్షులు తేళ్ల గౌరీ శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోలా కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చింతాడ దిలీప్, మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెఫెడ్ జిల్లా మేనేజర్గా వెంకటేశ్వర్రావు

విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , జనవరి 09 :ఏపి మార్కెఫెడ్ జిల్లా మేనేజర్గా ఎన్.వెంకటేశ్వర్రావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు ఉద్యానశాఖలో విధులు నిర్వహిస్తూ, డిప్యుటేషన్పై డిఎంగా చేరారు. ఇంతకుముందు ఈ స్థానంలో వై.విమలకుమారి డిఎంగా పనిచేసి, పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీపై వెళ్లారు. ముందుగా మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు కలిసి అనుమతి తీసుకున్న అనంతరం వెంకటేశ్వర్రావు డిఎంగా బాధ్యతలను స్వీకరించారు.



# అమర్ నీ పంథా మార్చుకోకపోతే రాజకీయంగా కనుమరుగు అయిపోతావు : గండి బాబ్జి



విశాఖపట్నం, జనవరి 9 మేజర్ న్యూస్: తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం అని రాష్ట్ర కో-ఆపరేటివ్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైజాగ్ నుంచి తిరుపతి లో జరిగిన ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని చెప్పారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయి చికిత్స అందించి వారి ఇళ్లకు పంపిస్తామని, మృతి చెందినవారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. నిన్న మోదీ పర్యటన లో సుమారు 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శంకుస్థాపన చేశారు. ఈ పెట్టుబడులు మూడు నుంచి నాలుగు లక్షల ఉద్యోగాలు వస్తాయి అని అన్నారు. నిన్న శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులకు గతంలోనే శంకుస్థాపన చేసామని వైసీపీ నాయకులు చెబుతున్నారు. గతంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ వచ్చి ఎలా శంకుస్థాపన చేస్తారు . వైసీపీ నాయకులకు పరిపాలన చేతకాదు. కేవలం దోపిడీ పైనే గత వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో అమర్నాథ్ ఏం సాధించావో చెప్పాలి అని డిమాండ్ చేశారు అమర్నాథ్ నెలకి ఒక దేశం వెళ్తున్నారు. ప్రమాదాలు జరిగితే కమీషన్లు వసూలు చేసుకొనే అమర్నాథ్ ఇప్పుడు చంద్రబాబు కోసం మాట్లాడుతున్నారు సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు. మైక్ దొరికింది కాదా అని అమర్నాథ్ మాట్లాడితే సరికాదు. కోడిగుడ్డు మంత్రిగా పేరుపొందిన అమర్ గత ఎన్నికలలోనే నీకు చుక్కలు చూపించారు ఇంకా నీ పంథా మార్చు కోకపోతే రాజకీయంగా కనుమరుగు అయిపోతావు అని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో రైల్వే జోన్ కు కనీసం భూములు కూడా కేటాయిం చలేదు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెలో భాగంగా వంటావార్పు

చీపురుపల్లి జనవరి 9 మేజర్ న్యూస్ : మండలంలోని కర్లాం వెంకటరామ పౌల్ట్రీ ఫారం యాజమాన్యం వేతన ఒప్పందాన్ని అమలు చేయాలంటూ పౌల్ట్రీ ఉద్యోగుల సంఘం చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు నిరసన శిబిరం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు గురు నాయుడు, పి ఈశ్వరరావు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ గత 14 రోజులుగా పరిశ్రమ ముందు నిరవధిక సమ్మె చేపడుతున్నప్పటికీ యాజమాన్యం తమ డిమాండ్లను ఒప్పుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే పలు రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన తాము పలుమార్లు సంఘ నాయకుల ఆధ్వర్యంలో చర్చల్లో పాల్గొన్నప్పటికీ తమ డిమాండ్లను యాజమాన్యం ఒప్పుకోకపోవడం శోచనీయమన్నారు. గతంలో యాజమాన్యం ఒప్పుకున్న వేతన ఒప్పందాన్ని అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న తమ పై పోలీసులను ఉసుగొల్పుతున్నారని ఈ సందర్భంగా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం న్యాయబద్ధమైన తమ కోర్కెలను అంగీకరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. సి ఐ టి యు మద్దతుతోపాటు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కూడా తమ సమ్మెకు మద్దతు తెలపడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ ముందు వంటవార్పు కార్యక్రమం నిర్వహిస్తూ కార్మికులు నిరసన తెలియజేశారు.



## ఉషా విద్యానికేతన్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఆనందపురం జనవరి 9 మేజర్ న్యూస్ :ఉషా విద్యానికేతన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిపిన కరస్పాండెంట్ చందక. పాండురంగ ఆనందపురం మండలంలో శ్రీ ఉషా విద్యానికేతన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సంక్రాంతి ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు కనువిందు చేశాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చందక పాండురంగ, హెచ్‌ఎం శ్రీను, ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్లవలస తిరుమల విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు



భీమునిపట్నం, జనవరి 9, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, తాళ్లవలస తిరుమల విద్యాసంస్థల్లో ఎల్. కె. జి. నుంచి 5వ క్లాస్ ఎలిమెంటరీ స్కూల్ పిల్లలతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి పల్లెటూరులో ఎలా జరుపుకుంటారు అని పిల్లలకు తెలియజేయడం కోసం కళ్ళ కట్టినట్టుగా ప్రతి ఒక్కటి ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎడ్ల బండి, ఆవులు, మేకలు, రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, గాలిపటాలు, బొమ్మల కొలువు, ఆటపాటలతో చాలా చక్కగా పిల్లలు అందరూ సంతోషంగా ఈ సంక్రాంతి సంబరాలు పాల్గొన్నారు. స్కూల్ డైరెక్టర్ జె. నిర్మల మాట్లాడుతూ పిల్లలకి చదువుతోపాటు మన సాంప్రదాయాలు పండగలు ప్రతి ఒక్కటి నేర్పించాలని పిల్లల వయసు నుంచే దీని మీద అవగాహన పెంచాలని ఈ కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు.



## తిరుపతి ఘటనలో మరణించిన మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

అక్కయ్యపాలెం, జనవరి 9, మేజర్ న్యూస్



తిరుపతి తొక్కిసలాటలో జరిగిన ప్రమాదంలో ఉత్తర నియోజకవర్గం నుంచి ఇద్దరు మహిళలు దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది. మరణించిన వారి కుటుంబ సభ్యులను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు , మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నజీర్ తో కలిసి గురువారం సాయంత్రం వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ ప్రమాదం జరిగిన తరువాత తిరుపతి లోని స్థానిక నాయ కులతో ఎమ్మెల్యే శ్రీ పి విష్ణు కుమార్ రాజు ఫోన్ లో మాట్లాడి రియా హాస్పిటల్ లో పోస్టు మార్టం పూర్తి అయ్యిన తరువాత వారి మృతి దేహాలును ప్రభుతం యార్పాటు చేసినా అంబులెన్స్ లో తీసుకొని రావడానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. సంబంధింత తహసీల్దార్ మరియ రెవెన్యూ ఇన్స్పెక్టర్, మరియు గ్రామ రెవెన్యూ అధికారి వారిని ప్రభుత్వం తరుపున అందించవలసిన సహాయ సహకారాలు అందించామని కోరారు. 55 వార్డు లో ఈ దుర్ఘటనలో మరణించిన శ్రీమతి కే. శాంతి అత్తయ్య ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పి విష్ణుకుమార్ రాజు , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నజీర్ గారు ఈతలపాక సుజాత గారు పార్వతి గారు ఆడారి శంకర్ జాగా గోవింద్ చాగంటి లక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

### ఎస్.ఐ ఎం.రాజేష్







సీతానగరం జనవరి 9 మేజర్ న్యూస్: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఐ ఎం రాజేష్ వాహనదారులకు సూచించారు. మండలంలోని రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా స్థానిక హనుమాన్ కోవుల జంక్షన్ నుండి చినభోగీల రహదారి వరకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను అలాగే పేరుకుపోయిన మట్టిని చెత్తను తొలగించి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించే విధంగా తుప్పలను తొలగించి రోడ్డుపై ఏర్పడిన గోతులను కాంక్రీట్‌తో పోచ్చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహన చోదకులు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదని. వాహనాలు నడిపే వ్యక్తి వద్ద సరైన రికార్డులు ఉండాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాహనదారులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవంతిలో మెగా రక్తదాన శిబిరం

### 80 మంది విద్యార్థులు రక్తదానం





తగరపువలస, జనవరి 09, మేజర్ న్యూస్ :స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరంను విశాఖ పట్నంలోని లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో విజయ వంతంగా నిర్వహిం చినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది నుండి ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది, సామాజిక బాధ్యత మరియు సమాజ సంక్షేమం పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. శిబిరంలో అవంతి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన దాదాపు 80 మంది విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే ఉదాత్తమైన ప్రయత్నానికి సహకరించారు. ఇలాంటి మానవతా కార్యక్రమాలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు కళాశాల చేస్తున్న కృషిని లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కళాశాల యాజమాన్యం దాతలకు మరియు లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఇలాంటి సంఘటనలు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతాయి మరియు సమాజానికి దోహదపడేలా విద్యార్థులను ప్రేరేపిస్తాయి. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళి కృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఏ .చంద్రశేఖర్, మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, కోఆర్డినేటర్ జి. చిన్నయ్య మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.





## ఆసుపత్రి అభివృద్దే లక్ష్యంగా సిబ్బంది పనిచేయలి

### -ఎంపీపీ వెంకట పద్మా లక్ష్మి శ్రీనివాస్




పరవాడ ,జనవరి 9, మేజర్ న్యూస్:స్థానిక పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాడ చీపురుపల్లి, పరవాడ పి. హెచ్. సి. లు సంయుక్తంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశము ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ ఎం.పీ.పీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భముగా పైల వెంకట పద్మాలక్ష్మి మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది అందరూ అభివృద్ధి లక్ష్యంగా వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన రిపేర్లలో భాగంగా కిటికీలు మెస్సలు,తలుపులకు రిపేర్లు వంటివి చేయిస్తూ వైద్య సదుపాయాలకు కావలసిన వస్తువులు కొనుగోలు చేయుటకు బయో మెడికల్ వేస్టేజ్ కవర్స్, ఓ.పి స్లిప్స్ ప్రింటింగ్,మొదలుగునవి కొనుగోలు చేయడానికి ఆమోదం తెలుపుతున్నామని అన్నారు. పరవాడఆసుపత్రి ముందు గేటు దగ్గర,లోపల గ్రావెల్ వేయడానికి పేషెంట్స్ కూర్చోవడానికి షెడ్డు సిమెంట్ బెంచీలు, మొదలగు అవసరాలను గుర్తించి నివేదిక పంపించమని ఆమె వైద్యాధికారులను కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరవాడ సర్పంచ్ సిరపు రపు అప్పలనాయుడు మాట్లాడుతూఆసుపత్రికి ఏ వ్యాధితో ఎక్కువ మంది వస్తున్నారు దాని తగ్గట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని రోగులకు సేవ దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్. పి. టి. సి పైల శ్రీనివాస్, పరవాడ సర్పంచ్ ఎస్. అప్పలనాయుడు భరణికం సర్పంచ్ కె.పూజ, తాసిల్దార్ బి. వి. అంబేద్కర్, డాక్టర్. పి.హారిక, డాక్టర్.జయశ్రీ కరిష్మా డాక్టర్. క్రాంతి కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ 200 మందికి తుప్పట్లు పంపిణీ

భీమునిపట్నం, జనవరి 09, మేజర్ న్యూస్ :

భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు వైస్ యంపిపి బోని బంగారు నాయుడు కుమారుడు చిరంజీవి బోని తేజ మూడవ వర్ధంతి సందర్భంగాఎంపీపీ డి. వాసు రాజు, డి. పెద్దబాబు, పొట్టి రమణ, సింగ బంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం పెదబాబు చేతులు మీదుగా 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేసారు.



## అలివేరా యానిమల్ హెల్త్ లిమిటెడ్ పరిశ్రమలో ప్రమాదం

### -మిథైల్ సల్ఫేడ్ లిక్విడ్ కడుపుపై పడడంతో కార్మికుడికి గాయాల

**- గాయపడ్డ కార్మికుడు కి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి డిమాండ్.**

పరవాడ, జనవరి 9, మేజర్ న్యూస్: ఫార్మారాంకీ ఎస్సి జెడ్ లో అలివేరా యానిమల్ హెల్త్ లిమిటెడ్ పరిశ్రమలో మిథైల్ సల్ఫేడ్ లిక్విడ్ కడుపుపై పడడంతో జిహాన్ అన్సర్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికుడి కి గాయాలు అయ్యాయి. హుటాహుటిన అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి నుండి విశాఖపట్నంలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని గాయపడ్డ కార్మికుడు కిమెరుగైన వైద్య సేవలు అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ యాజమాన్యాన్ని డిమాండ్ ఈ ప్రమాదంపై గణి శెట్టి మాట్లాడుతూ యాజమాన్యం భద్రత ప్రమాణాలు అమలు చేయకపోవడం భద్రతా పరిక రాలు ఇవ్వకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఈ ప్రమాదంపై తగిన విచారణ నిర్వహించి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య చికిత్స అందించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని తాము కోరుతున్నామని అన్నారు.



## శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**గాజువాక, మేజర్ న్యూస్ :**

ఉక్కునగరం సెక్టర్ - XI లో గల సృష్టి వరల్డ్ స్కూల్ లో సంక్రాంతి పండుగ సంబరాలను అంబరాన్ని తాకే విధంగా అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు అందరినీ పాఠశాల మైదానంలో సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భిన్నత్వంలో ఏకత్వానికి గుర్తుగా మన భారతదేశంలో సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్య కళారూపాలను ప్రాథమిక స్థాయి విద్యార్థినీ విద్యార్థుల నుంచి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల వరకు అందమైన దుస్తులు ధరించి నృత్య ప్రదర్శనలతో భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అస్సామీ డ్యాన్స్ మాషప్ ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రదర్శన విద్యార్థుల యొక్క శక్తి సామర్థ్యాలు మరియు వారి ప్రతిభా పాటవాలకు, అంకితభావానికి నిదర్శనగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్స్ అప్పల నరసింహం, భుజంగరావు రూపొందించిన అందమైన కోలమ్‌లు, రంగోలి, గొబ్బెమ్మలు, భోగిమంట, అందమైన పండుగ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరంపాఠశాల డైరెక్టర్ సుశీలారాణి మాట్లాడుతూ మన సృష్టి వరల్డ్ స్కూల్ భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి , ప్రోత్సహించడానికి ముందుంటుందనడానికి ఇటువంటి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈ. చంద్రిక, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ కిరణ్ దేవగిరి, క్రియేటివ్ హెడ్ రాధా శ్రీనివాస్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల సమస్యకు పరిష్కారం

పార్వతిపురం రూరల్ జనవరి 9 (మేజర్ న్యూస్): మండల లోని డోకి సెల గిరిజన బాలుర ఆశ్రమం పాఠశాలలో ఎట్టకేలకు మరుగుదొడ్ల సమస్య పరిష్కారం అయింది. ఇటీవల జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి పాఠశాలను సందర్శించినప్పుడు నిరుపయోగంగా మూలకు చేరిన మరుగుదొడ్ల వ్యవహారాన్ని గుర్తించి



కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వీటికి మరమత్తులతో పాటు శిధిలావస్థను ఉన్నవాటికి నూతనంగా తీర్చిదిద్దేందుకు 2,50,000 నిధులు కేటాయించడంతో ఆ నిధులతో మరమ్మతు పనులు చేపట్టారు. మరుగుదొడ్లకు సంబంధించి బేస్మెంట్ పనులు తో పాటు రన్నింగ్ వాటర్ ఏర్పాటు కోసం పనులు చేస్తున్నామని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు ఈ పనులు పూర్తయితే విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి మరుగుదొడ్లు ఆశ్రమ పాఠశాలలో అందుబాటులోకి వస్తాయి.

## భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

డుంబ్రిగుడ, జనవరి 9 మేజర్ న్యూస్:- భూ సమస్యలు పరిష్కారం చేయడం కోసమే ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని స్థానిక మండల డిప్యూటీ తాసిల్దార్ షేక్ ముజీబ్ చెప్పారు. మండల కేంద్రం లోని స్థానిక సామాజిక భవనంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా డుంబ్రి గుడ రెవెన్యూ పరిధిలోని గ్రామాల గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ భూ సమస్యలపై అధికారులకు దరఖాస్తులను చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపోడు పట్టాలు, సాగు భూమి పట్టాల మార్పిడితో పాటు ఆన్లైన్లో జరిగిన పలు సమస్యలపై




అనేకమంది గిరిజనులు భూ సమస్యలపై ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఇటువంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సులను నిర్వహిస్తుందని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చిరంజీవి, వీఆర్వో సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు మాజీ జెడ్ పి టి సి ఎం శ్రీరాములు ఏం స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు

### భక్తులు తరలిరావాలన్నా కాళిదాసు శర్మ యాజి



పార్వతిపురం రూరల్ జనవరి 9 (మేజర్ న్యూస్): స్థానిక శ్రీ విద్యా సర్వమంగళ దేవి పీఠం (దుర్గ చెట్టు) ఆవరణలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భక్తులు పునీతులు కావాలని పీఠం వ్యవస్థాపకులు మురు పాక కాళిదాసు శర్మ యాజి కోరారు. ఎందుకు సంబంధించి ఏర్పాట్లను దగ్గరుండి గురువారం పర్యవేక్షించారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు .పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని, స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఎంతో అదృష్టమని ప్రధానంగా ధనుర్మాసంలో వస్తున్న వైకుంఠ ఏకాదశి నాడు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పునర్జన్మ ఉండదని పురాణ కథనాలు చెబుతున్నాయని వివరించారు. అంతేకాకుండా శుక్రవారం నుండి మూడు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు పూల అలంకరణ వెంకటేశ్వర వైభవం గురించి పారాయణం తదితర కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

## సర్వేలో తప్పులు సవరించని యెడల సంక్రాంతి సెలవులు రద్దు

### ఎండిఓ వెంకన్న బాబు

రావికమతం జనవరి9 మేజర్ న్యూస్ : నిక్షేపంలా ప్రతినెలా పెన్షన్ తీసుకుంటున్న వారిని కూడా గృహ సర్వేలో మృతిచెందారని నమోదు చేయడం పట్ల ఎండిఓ కే. వెంకన్న బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బందికి అత్యవసర సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్వహించిన గృహ సర్వేలో చనిపోయినట్టు నమోదు చేసిన వ్యక్తులు కూడ ప్రస్తుతం ప్రతినెల పెన్షన్ పొందుతున్నారని ప్రభుత్వం గుర్తించిందన్నారు. దీనికి సంబంధించిన నివేదికను తమ కార్యాలయానికి పంపిందన్నారు. సర్వే సిబ్బంది తక్షణం ఇంటింటికి వెళ్లి గృహ సర్వేలో చోటు చేసుకున్న తప్పులను సవరించాలన్నారు.



అలాగే సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సర్వే నిర్ణీత కాలములో పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లకుండా వేరొక ప్రాంతంలో పెన్షన్ పంపుతున్నట్టు కూడా ప్రభుత్వం గుర్తించిందన్నారు. పెన్షన్ లబ్ధిదారుల జియో టాకింగ్ ఆధారంగా ఈ విషయం వెల్లడైందని ప్రభుత్వం నుంచి తనకు నివేదిక వచ్చిందని చెప్పారు. ఇకపై లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు. ఈ నిబంధన అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు పెన్షన్ పంపిణీకి , సర్వేకు నియమించమన వివిధ శాఖల సిబ్బంది మాతృ శాఖ పనులు పక్కనపెట్టి సర్వేలో తప్పులు సవరించాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయ్యే అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి భానోజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## నోటికాడ కూడును తన్నుకుపోయిన అగ్ని దేవుడు

### రెండు వరి కుప్పలు దగ్ధం లక్ష రూపాయలు ధాన్యం బుగ్గి పాలు

రావికమతం జనవరి 9 మేజర్ న్యూస్ : ఆరుగాలం శ్రమించి పండించి న వరి పంటను సంక్రాంతికి నూర్చుకుందామనుకున్నా తరుణంలో గురువారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ధాన్యముతో సహా గడ్డి కూడా బుగ్గి పాలు అయింది. దీంతో ఆ రైతుల ఆక్రందన మిన్నింటింది. మండలంలో గర్ణికం గ్రామానికి చెందిన కేశం శెట్టి రమణ, కేశం శెట్టి అప్పారావులకు చెందిన రెండు వరి కుప్పలు ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. సంక్రాంతికి ముందే వరికుప్పలను నూర్చుదామని అనుకున్న మని ఇలోగానే తమ నోటి కాడ కూడు అగ్నిదేవుడు తన్నుకు పోయారని రైతులు కళ్ళనీళ్ల పర్యంతమయ్యారు. రావికమతం అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేసినప్పటికీ అప్పటికే వరి కుప్పలు పూర్తిగా పెద్దమ య్యాయి.. వీఆర్వో ప్రసాద్, సూపర్ సర్పంచ్ కేశం శెట్టి నూకరాజు తదితరులు బాధితులను పరామర్శించారు ప్రభుత్వ సహాయానికై నివేదిక పంపాలని కోరారు.



# 2025-26 ఆర్థిక సంవత్సరానికి 497.96 కోట్ల అంచనా బడ్జెట్

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమోదం తెలిపిన సభ్యులు

విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , జనవరి 09 : 2025-26 ఆర్థిక సంవత్సరానికి 497.96 కోట్ల అంచనా బడ్జెట్ ను జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అలాగే 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్ 496.35 కోట్ల రూపాయలకు కూడా ఆమోదం తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో జిల్లా పరిషత్ సర్వ సభ్యసమావేశం జరిగింది. బడ్జెట్ ఆమోదం అనంతరం పలు అంశాల పై తీర్మానాలు చేసారు. శాఖల పని తీరు పై సమీక్ష నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసవాస రావు మాట్లాడుతూ రైతాంగానికి సాగు నీరందించే ఉద్దేశ్యం తో జిల్లాలో జలాశయాల నిర్మాణానికి కృషి చేసిన మహనీయుల పేర్లను పెట్టుకొని భావి తరాలకు వారి సేవలను గుర్తుండేలా చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆయా జలాశయాల వద్ద వారి విగ్రహాలను కూడా నిర్మించి పార్క్ లను ఏర్పాటు చేస్తే వారికీ సముచితమైన గుర్తింపునిచ్చినట్లు అవుతుందని తెలిపారు. తోటపల్లి ప్రాజెక్ట్ కు సర్దార్ గౌతు లచ్చన్న పేరును , జంఝావతి కి వాసిరెడ్డి కృష్ణ మూర్తి నాయుడు పేరును, మడ్డువలస కు గొర్లె శ్రీరాములు నాయుడు పేరును , తాటిపూడి జలాశయానికి గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును పెట్టడం జరిగిందని, అయితే ఆయా జలాశయాల వద్ద వారి విగ్రహాలను ఏర్పాటు చేసి , పార్క్ లను నిర్మించి సుందరంగా తీర్చి దిద్దాలని, నిధులు అవసరమైతే జిల్లా పరిషత్ నుండి సమకూర్చడం జరుగుతుం దని, ఆ మేరకు తీర్మానం చేసారు. ఉద్యాన శాఖ సమీక్ష లో భాగంగా జిల్లాలో మామిడి అధికంగా సాగులో ఉందని, ఎగుమతులు కూడా జరుగుతున్నాయని, మామిడి పంట ఇన్సురెన్సు కోసం ఎకరానికి 2 వేల రూపాయల ను ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ ప్రీమియం ను తగ్గించాలని, అలాగే ఇన్సూరెన్స్ గడువును కూడా పొడిగించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరగా కలెక్టర్ అంబేద్కర్ స్పందిస్తూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పరిశీలించి లేఖ రాస్తామని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా జీడి మామిడి పంటకు హెక్టార్ కు 4 వేల రూపాయలు ప్రీమియం ఉందని, దానిని తగ్గించాలని లేఖ రాయడం జరిగిందని మన్యం కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు , విధానాలు ప్రజలకు తెలిసే లోపే వాటి గడువు అయిపోతుందని, ప్రజలకు




తెలిసేలా ప్రచారం గావించాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ అంబేద్కర్ స్పందిస్తూ గ్రామ స్థాయి, మండలస్థాయి సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రభుత్వ పథకాలు, విధానాల పై వివరించాలని , అధికారిక సమేశాలకు తప్పనిసరిగా హాజరవ్వాలని వెంటనే ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు. వికలాంగుల పెన్షన్ ను అనర్హుల పేరుతో తొలగిస్తున్నారని ప్రజల్లో భయాందోళనలు రేకెత్తు తున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ సభ దృష్టికి తీసుకు వచ్చారు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ స్పందిస్తూ వికలాంగుల పెన్షన్ తీసేయమని ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు రాలేదని, కేవలం రీ వెరిఫికేషన్ మాత్రమె చేస్తున్నామని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసారు. వెరిఫికేషన్ కోసం ప్రత్యేక వైద్యులతో 6 టీం లను వేయడం జరిగిందని వారు 15 వేల రూపాయల పించన్ పొందే వారి ఇంటికి వెళ్లి వికలాంగుని ఫోటో తీసే, అక్కడికక్కడే అప్లోడ్ చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో 32 వేల మంది వికలాంగ పెన్షన్ దారులకు స్క్రీనింగ్ పరీక్ష చేసి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతా ఆన్లైన్ లోనే జరుగుతుందనని , అర్హులైన వారిని తొలగించడం ప్రభుత్వం ఉద్దేశ్యం కాదని , ఎవరైనా అర్హులై ఉండి తొలగిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేసారు. జిల్లా పరిషత్ చైర్మన్ స్పందిస్తూ పించన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని కలెక్టర్ ను కోరారు. పించన్ పొందుతున్న వారు మరణిస్తే వారి జీవిత భాగస్వామికి పించన్ అందేలా ఈ జనవరి నుండి అవకాశం ఇస్తున్నారని, అంతకు ముందు చనిపోయినవారి కుటుంబాలకు కూడా ఈ అవకాశాన్ని కల్పించాలని సభ్యులు కోరారు. ఉత్తర్వులు వెలువడిన నుండే అమలులో ఉంటాయని, పాత వాటికోసం ప్రభుత్వానికి లేఖ రాస్తామని కలెక్టర్ తెలిపారు. తాటిపూడి బోటు షికారు కోసం అన్ని రకాల అనుమతులు ఉన్నాయా, పర్యాటకుల భద్రత కు ఎటువంటి చర్యలు తీసుకున్నారు అని జిల్లా పరిషత్ చైర్మన్ జలవనరులు, పర్యాటక శాఖల అధికారులను ప్రశ్నించారు. కలెక్టర్ స్పందిస్తూ అన్ని రకాల అనుమతులు ఉన్నాయని, పర్యాటక కార్పొరేషన్, బోటు నడిపే కంపెనీ వారు ఒప్పందం కుదుర్చు కున్నారని, ఇందులో భద్రత, ధర, ఇతర అంశాల పై చర్చించి బోటు నడపాలా వద్దా అనే అంశాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని అన్నారు. వైద్య శాఖ సమీక్ష లో భాగంగా హెచ్.ఎం.పి.వి వైరస్ పై ప్రజలు ఆందోళన చెందుతున్నారని సభ్యులు తెలుపగా రాష్ట్రం లో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, అయితే అలర్ట్స్ వస్తున్నాయని కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. కోవిడ్ లో తీసుకునే జాగ్రత్తలే తీసుకోవాలని, శీతాకాలం లో వచ్చే వ్యాధులైన జలుబు, దగ్గు, గొంతునొప్పి వస్తే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మాస్క్ ధరించాలని, సానిటైజర్, వాడాలని, జలుబు, దగ్గు ఉన్న వారికీ దూరం పాటించాలని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఉపాధి పనులు పంచా యతీల తీర్మానం లేకుండా చేస్తున్నారని, చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని, అవినీతి జరుగుతోందని పలువురు సభ్యులు సభ ద్రుష్టికి తెచ్చారు. కలెక్టర్ అంబేద్కర్ స్పందిస్తూ ఉపాధి పనులన్నిటినీ నిబంధనల ప్రకారంగానే జరుపుతు న్నామని, పనులు, చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పై అవినీతి ముద్ర వేయడం మంచిది కాదని, ఎక్కడైనా జరిగితే స్పష్టంగా , వివరంగా రాసి ఇస్తే విజిలెన్సు ద్వారా విచారణ చేపడతామని తెలిపారు. గతం లో పని చేసిన మండలాలకు 10 శాతం హోల్డ్ లో ఉంచారని, సోషల్ ఆడిట్ కూడా పూర్తి చేసిన మండలాలకు ఆ మొత్తం రిలీజ్ చేయాలనీ సభ్యులు కోరారు. సోషల్ ఆడిట్ పూర్తైన చోట్ల 10 శాతం నిధులను విడుదలకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామ పి.డి. కి సూచించారు. ఈ సమావేశం లోసనన మండలి సభ్యులు డా.సురేష్ కుమార్, ఇందుకూరి రఘురాజు, జిల్లా పరిషత్తు సి.ఈ.ఓ సత్యనారా యణ, రెండు జిల్లాలకు చెందిన అధికారులు, ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి సభ్యులు పాల్గొన్నారు.

# డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ ఉత్సవ్ 2025లో భాగస్వాములు అవ్వండి

## మేనేజింగ్ డైరెక్టర్ సుందరయ్య

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 9 మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ కర్రీ సుందరయ్య, డైరెక్టర్ జె.రమణాజీ, మాట్లాడుతూ 2016 సంవత్సరంలో డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించి నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు మంచి ఫలితాలతో, విద్యతోపాటు, క్రమశిక్షణ, ఆటల పోటీలలో, క్రీడారంగంలో, మంచి ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు, దీనిలో భాగంగా ఉత్సవ్ 2025 పేరిట ఈనెల 10,11, తేదీలలో శుక్ర, శని వారంలలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7:00 వరకు ఉత్కంఠ బరితమైన క్రీడా కార్యక్రమాలు, స్ఫూర్తిదాయకమైన అథ్లెటిక్ పోటీలు,మంత్రముగ్ధులు చేసే సాంస్కృతి కార్యక్రమాలు, ప్రతిభావంతమైన మా విద్యార్థులతో పలు కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా ఇతర విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రజలు పాల్గొనాలని కోరారు, విద్యార్థులు చదువుతోపాటు తెలుగు సాంప్రదాయ పండుగలు, వాటి విలువలు, చేసి చూపిస్తామన్నారు, ఈ రూరల్ జిల్లాకే ఎక్కడా లేనివిధంగా మన డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్లో, ఆహ్లాదకరమైన చల్లని వాతావరణం, భారీ పెద్ద స్కూల్ గ్రౌండ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, జనరల్ నాలెడ్జ్ నేర్పే ఉపాధ్యాయులు, వ్యాయామ, ఆటల, పాటల, ఇలా చదువుతోపాటు పలు రంగాలలో శిక్షణ కల్పించడంలో మా స్కూల్ యాజమాన్యం ముందుంటుంది అన్నారు. మన స్కూల్లో చదివి ఇతర ప్రదేశాలలో స్థిరపడి మనం నేర్పిన విద్యతోపాటు, క్రమశిక్షణ వారికి అక్కడ ఎంతో ఉపయోగపడిందన్నారు,అలాగే ప్రిన్సిపాల్ మీనా మిశ్రా మాట్లాడుతూ ఒక విద్యార్థిని ఎలా అభివృద్ధి చేయాలో మా ఉపాధ్యాయ బృందానికి వెన్నతో పెట్టిన విద్య లాంటిదని అన్నారు, విద్యార్థులు తల్లిదండ్రులని,




ఉపాధ్యాయులని, పెద్దలను, గౌరవించడంతోపాటు క్రమశిక్షణ,క్రీడా పోటీలు,యోగ, లలో శిక్షణ కల్పిస్తామన్నారు,డైరెక్టర్ స్వామి బాబు మాట్లాడుతూ మా స్కూల్లో ప్రతినెల ఫోర్ కె రన్, స్పోర్ట్స్ తో పాటు, సైన్స్ టెస్ట్, గణితంలో రామానుజన్ టెస్ట్ పట్టి గెలుపొందిన వారికి దేశ నాయకుల పేరుతో తో అవార్డులను ప్రధాన చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సుందరయ్య కర్రీ, డైరెక్టర్ జె రమణ జి, స్వామి బాబు, ప్రిన్సిపల్ మీనా మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలి

## వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహ నరావు వెల్లడి...

## రక్తహీనత నివారణపై అంగన్వాడి ,వైద్యసిబ్బంది, సమన్వయంతో పని చేయాలి

కొమరాడ/గరుగుబిల్లి , జనవరి9, మేజర్ న్యూస్: గర్భిణీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని వైద్య రోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు కె.ఆర్.బి పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పిఎమ్ఎస్ఎమ్ఏ(ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్) కార్యక్రమాన్ని గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ముందుగా అప్పుడే వైద్య పరీక్షలు పూర్తి చేసుకొని ఫీడర్ అంబులెన్స్ వాహనంలో ఇంటికి బయల్దేరుతున్న గర్భిణీ తో మాట్లాడి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. మారుమూల మసిమండ గ్రామానికి చేర్చుతున్నా మని వాహన సిబ్బంది తెలిపారు. అనంతరం పి హెచ్ సిలో గర్భిణీలకు వైద్యాధికారి, వైద్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివ రాలు మాతాశిశు సంరక్షణ కార్డులలో పరిశీలించారు.గత నెల నివేదికలు, ఆరోగ్య స్థితి వివరాలుతో సరిచూశా రు. ల్యాబ్ వద్ద పరీక్షలు చేస్తున్న తీరును గమనించారు. రక్తహీ నత గుర్తించిన గర్భిణిల్లో నెలనెలా హీమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని, ఎనీమియా ఏక్షన్ కమిటీలు పక్కాగా నిర్వహిం



చాలని ఆదేశించారు. ప్రసవ సమయం నాటికి రక్తహీనత ఉండరాదని, అంగన్వాడీ,వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేసి గర్భిణిలు ,పోషకాహారం, ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు సక్రమంగా తీసుకుంటున్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాల న్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలను గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి తక్షణమే పరీక్షలు జరపాలన్నారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహ నరావు మాట్లాడుతూ గర్భిణీ ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు కోసం ప్రతీ నెలా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల గర్భిణిల ఆరోగ్య విషయమై మరింత శ్రద్ధ కనబర్చా లని సూచించారు. పి హెచ్ సి లో ప్రసవాలపై దృష్టి సారించాల న్నారు. ఈసందర్భంగా పిఎమ్ఎస్ ఎమ్ఏ లో గర్భిణీలకు పోషకాహారం అందజేసిన సత్యసాయి ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ టి గణేష్ పట్నాయక్, ఆరోగ్య శాఖ డెమో యోగీశ్వ రరెడ్డి,ఎస్.యు.ఓ ధనుంజయరావు,సూపర్వైజర్స్ శోభ, శారద, వైద్య సిబ్బంది తదితరులు వున్నారు.

# ప్రధాన నరేంద్ర మోడీ కలిసిన మండల బిజెపి అధ్యక్షులు కాలేశ్వరం

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 9: మండల కేంద్రమైన మునగపాక మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీని విశాఖ లో పర్యటలో భాగంగా మర్యాదగా పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఊపిరి ఊదడానికి విచ్చేసిన టువంటి శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని ది 8/01/2025 న సమావేశానికి విచ్చేసి తిరుగు ప్రయాణములో కలిసే అవకాశాన్ని కల్పించిన అనకాపల్లి ఎంపీ శ్రీ సీఎం రమేష్ కి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ ద్వారపురెడ్డి పరమేశ్వర రావుకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో విశాఖ జిల్లా, అనకాపల్లి పార్లమెంటు జిల్లా శర వేగంగా అభివృద్ధి చెందుతుంది అనడంలో సందేహం లేదు.



లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, వాటి పురోగతిపై నిరంతరం సమీక్ష చేయడం కూటమినేతల కృషికి నిదర్శనం.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

పార్వతిపురం రూరల్ జనవరి 9 (మేజర్ న్యూస్): స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగునని ఎంపీడీవో రూపేష్ తెలిపారు ఎందుకు సంబంధించి మండల పరిధిలో గల అన్ని శాఖల అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాలని సూచించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరవుతున్నారని ప్రతి ఒక్క శాఖ అధికారి తప్పనిసరిగా సమయానికి సమావేశానికి హాజరు కావాలని అన్నారు.

# శాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్‌లో చిన్నారుల సంక్రాంతి సంబరాలు

### అబ్బురపరచిన చిన్నారుల సంక్రాంతి కోలాటం

నర్సీపట్నం జనవరి 9, మేజర్ న్యూస్ : స్థానిక శారదా నగర్ శ్రీ దుర్గా శాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్ లో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పండితుని ద్వారా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం చిన్నారులపై భోగి పండ్లు వేసి చిన్నారులకు ఆయురారోగ్యాలు కలగాలని ఆశీర్వదించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగిమంట, రంగవల్లులు, గొబ్బెమ్మలు, గోమాత పూజ, గంగిరెడ్ల ఆటగాళ్లు, పల్లె సంక్రాంతి తదితర ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. హరిదాసు వేషధారణ, సంక్రాంతి వస్త్రధారణతో చిన్నారులు



అలరించారు. సంక్రాంతి సంబరాలు గుర్తుకు తెస్తూ చిన్నారులు చేసిన నృత్యం అబ్బురపరిచింది. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు మన భారతదేశం పుట్టినిల్లని, మన పండుగల సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో చిన్నపిల్లలకు పండుగల సంస్కృతిని పరిచయం చేస్తూ ప్రతి పండుగనూ ఈ పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలుగు సంస్కృతిని పరిరక్షించడానికి చిన్నతనం నుండే అలవాటు చేస్తున్న స్కూల్ కరస్పాండెంట్ శిరీష రాణి, టీచర్లకు పేరెంట్స్ కమిటీ తరఫున ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జే శిరీషా రాణి, స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రమణ



పలాస జనవరి 9 మేజర్ న్యూస్: భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ కోరారు.పాఠశాల ఆవరణలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.ఇందులో భాగంగా ముందుగా విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులుచే భోగిమంటలు,భోగి పళ్లు,సాంప్రదాయ వస్త్ర ధారణ, కోలాటం,జానపద నృత్య సాంస్కృతిక ప్రదర్శనలు,అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ..మన సాంప్రదాయ పండుగలను ఈ విధంగా పాఠశాలలో నిర్వహించడం, భవిష్యత్తు తరాల వారు వాటిని కొనసాగించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిదీ అని తెలిపారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు ఆధ్వర్యంలో జరగగా,ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు,మధుబాబు, రమేష్ ,కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని,మెహర్ సుధా,కిషోర్, రజని కుమారి,జ్యోతమ్మ,అరుణకుమారి, క్రిష్ణవేణి,చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం పరిసర ప్రాంతాల్లో ఏయూటీడి ప్రత్యేక రెస్క్యూ కార్యక్రమం

సీతమ్మ ధార జనవరి 9(మేజర్ న్యూస్ ): ప్రధాని, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు విశాఖ పర్యటనను దృష్టిలో పెట్టుకొని ఏయూటిడి సిబ్బంది సిరిపురం పరిసర ప్రాంతాల్లో నగరంలో రెండు రోజుల నుంచి ప్రత్యేక రెస్క్యూ కార్యక్రమాలు చేపట్టింది. 8 వ తేదీన 5 గురు నిరాశ్రయులను గుర్తించి టీ.యస్.ఆర్ షెల్టర్ హెూంలకు తరలించడం జరిగింది. కర్ర సంచితో ఉన్న వ్యక్తి తనుదౌర (65), లఖన, ఒరిస్సా, రెండవ వ్యక్తి ఆర్యాస్ మనోహర్ (63), తిరుపతి. మూడో వ్యక్తి సంజయ్, జైపూర్ దగ్గర రాంచి, నాల్గోవాడు ప్రతాప్ బ్రిష్మినా (40) గంజాం, ఒరిస్సా, ఐదో వ్యక్తి దీపాకరావు (50) రాయపూర్, ఛత్తీస్గఢ్ అని వారి నుంచి వివరాలు రాబట్టడం జరిగింది. త్వరలోనే కుటుంబ సభ్యులను రప్పించి అప్పగించడం జరుగుతుంది.



# రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు





నర్సీపట్నం జనవరి 9 మేజర్ న్యూస్: స్థానిక నర్సీపట్నం శారద నగర్ రవీంద్రభారతి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి అనగా నూతన క్రాంతి . సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు.అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతుంది.అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు.ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణం అంటారు.దక్షిణం వైపు కనిపించే క్రమం దక్షిణాయణమని రవీంద్రభారతి ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ యన్.వెంకటేష్ అన్నారు.మనకు ఒక సంవత్సరం కాలము అయితే దేవుళ్ళకు ఒక రోజు. అయితే ఒక రోజులో పగలు అనేది ఉత్తరాయణం. రాత్రి అనేది దక్షిణాయణం.. ఈ ఉత్తరాయణమనేది అందుకే మనకు అంత ముఖ్యం.. ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య ఘడియలలోనే పరమపదం చారని సీ.జీ.యం జీ.ఆర్. వసంత అన్నారు.ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పిత్రు దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ కే గిరిధర్. డివిజన్ ఇంచార్జ్ చప్పా.గోవింద్ అన్నారు.కార్యక్రమములో పాఠశాల డీన్, ఉపాధ్యాయులు,పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు.చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# అమిత్ షా భారత జాతికి క్షమాపణ చెప్పాలి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మానిక్కం ఠాగూర్ -అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

నెల్లిమర్ల, జనవరి 9, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని చట్ట సభలో అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా భారత జాతికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ మానిక్కం ఠాగూర్ అన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నవ సత్యాగ్రహం పేరుతో నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలో గురువారం ఆందోళన నిర్వహించారు. స్థానిక రామతీర్థం జంక్షన్, ఇందిరా కాలనీలోని అంబేద్కర్ విగ్రహాలకు పార్టీ సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, పీసీసి స్పోక్స్ పర్సన్ మస్తాన్ వలీతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమిత్ షా రాజీనామా పత్రాన్ని పాదాల వద్ద ఉంచారు. ఈ సందర్భంగా మానిక్కం ఠాగూర్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానిస్తూ అమిత్ షా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచినఅంబేద్కర్ భారత జాతికి దేవుడు అని కొనియాడారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారన్నారు.



అటువంటి మహనీయుడిపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఖండించకపోవడం దారుణమన్నారు. అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. రుద్రరాజు, మస్తాన్ వలీ మాట్లాడుతూ రాజ్యాంగ పదవులు అనుభవిస్తున్న వ్యక్తులు అంబేద్కర్ ను అవమానించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. నవ సత్యాగ్రహం పేరిట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమంతా ఆందోళన చేపడుతున్నట్లు చెప్పారు. అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పకపోతే26 నుంచి ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గంటా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు సతీష్, ఎస్ కోట నియోజకవర్గ ఇంచార్జ్ గేదెల తిరుపతి, ఓబీసీ జిల్లా చైర్మన్ తారకేశ్వరరావు, ఓబీసీ నియోజకవర్గ చైర్మన్ రాయల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గొంప మిరియాల చెరువు సరిహద్దులు గుర్తింపు

### తహసిల్దార్ వెంకటరమణ



రావికమతం జనవరి 9 మేజర్ న్యూస్: ఎట్టకేలకు గొంప మిరియాల చెరువు సరిహద్దులను రెవెన్యూ సిబ్బంది గురువారం గుర్తించారు. ఈ గ్రామంలో గత ఏడాది డిసెంబర్ 12న జరిగిన రెవెన్యూ సదస్సులో మిరియాల చెరువు ఆక్రమణ వలన వందలాది ఎకరాల ఆయకట్టు భూములు బీడు భూములుగా మిగిలిపోతున్నాయని గ్రామస్తులు తాసిల్దార్ కు వెంకటరమణకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. చెరువు మొత్తం సాగు భూమిగా మారిపోవడంతో అప్పట్లో తాసిల్దార్ విస్మయం వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ కు రిపోర్టు పంపారు. వరుస రెవెన్యూ సదస్సులు ఉన్నందున ఈ చెరువు సరిహద్దులను గుర్తించలేకపోయారు. సదస్సులు ముగియడంతో గురువారం మండల సర్వేయర్ సురేష్ తన సిబ్బందితో వెళ్లి సర్వేనెంబర్ 144 లో 38 ఎకరాల విస్తీర్ణం గల చెరువుకు సరిహద్దులు ఏర్పాటు చేశారు. ఈ చెరువు పూడికకు అవసరమైన నిధులు మంజూరు అయ్యాయని ఉపాధి సిబ్బంది పూడిక పనులు చేపట్టాలని తాసిల్దార్ వెంకటరమణ ఉపాధి పథకం సిబ్బందికి లిఖిత పూరకమైన ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ గురువారం సరిహద్దు గుర్తింపు కార్యక్రమనికి ఉపాధి సిబ్బంది హాజరు రాకపోవడం, చిన్న నీటి వనరుల శాఖకు పరిధిలోకి ఈ చెరువు వస్తున్నందున సంబంధిత శాఖ అధికారులు కూడా హాజరై పూడిక తీత పనులకు సహకరించాలని కోరినప్పటికీ ఈ శాఖ అధికారులు కూడా సహకారాలు అందించకపోవడంపై కలెక్టర్ కు నివేదిక పంపుతామని తాసిల్దార్ వెంకటరమణ చెప్పారు.

# ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సాంకేతిక శిక్షణా కార్యక్రమము




వి మాడుగుల, మేజర్ న్యూస్: వి మాడుగుల మాడుగుల మండలలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సాంకేతిక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం నందు మాడుగుల, చీడికాడ, బుచ్చయ్యపేట మండలాలకు చెందిన అందరు ఫీల్డ్ అసిస్టెంట్స్ , టెక్నికల్ అసిస్టెంట్స్, మరియు క్లస్టర్ బండారు శ్రీనివాస్ , పాల్గొనడం జరిగింది, ఈ శిక్షణ లో కొలతలు పైన క్షేత్రస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది, అదే విదంగా ఏ పనులు ఎక్కువ గుర్తించాలి అన్నది క్షేత్రస్థాయిలో వివరించడం జరిగింది, ముఖ్యంగా దినసరి వేతనం 300/- వచ్చే విధముగా ఏ పనికి ఎంత కొలత ఇచ్చి పని చేయించాలి అనే అంశములపై పూర్తిస్థాయిలో కొలతలపైన అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళి నాలుగు మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

# నేడు రామతీర్థంలో గిరిప్రదక్షిణ

**వేకువ జామున 5 గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం**

**8 గంటలకు మెట్లోత్సవం, గోపూజ కార్యక్రమాలు**



నెల్లిమర్ల, జనవరి 9, మేజర్ న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం శుక్రవారం జరగనుంది. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవస్థానం పరిధిలోని బోడికొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేసేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 5 నుంచి 7గంటల వరకు ఆలయంలోని ఉత్తర ద్వారంలో స్వామి వారి దర్శనానికి భక్తులకు అవకాశం కల్పిస్తారు. 7.30 గంటలకు స్వామి వారికి తిరువీధి మహోత్సవం నిర్వహిస్తారు. 8 గంటలకు మెట్లోత్సవం, గోపూజ కార్యక్రమాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆలయ ఈఓ శ్రీనివాసరావు, అర్చకులు పిలుపునిచ్చారు.

# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం**

గరుగుబిల్లి, జనవరి 9, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదను అందజేయడం జరిగిం దని తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదను స్వీకరించారు.



# తిరుమల తొక్కిసలాటలో నర్సీపట్నం వాసి మృతి

## పెద్ద బొడ్డేపల్లిలో విషాదఛాయలు



నర్సీపట్నం జనవరి 9, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో నర్సీపట్నం వాసి మృతి చెందాడు. నర్సీపట్నం పురపాలక సంఘం పరిధి లోని పెద్ద బొడ్డేపల్లికి చెందిన బొడ్డెడ నాయుడు బాబు ఈ తొక్కిసలాటలో మృతిచెందగా, అతని భార్య మణికుమారి సురక్షితంగా బయటపడిందని నాయుడు బాబు కుటుంబ సభ్యులు తెలిపారు. నాయుడు బాబు అతని భార్యతో కలిసి రెండు రోజుల క్రిందట తిరుమల వెళ్ళాడు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ఉచిత టోకెన్ల క్యూలో ఆయన నిలబడ్డాడని, దురదృష్టవశాత్తు అక్కడ జరిగిన తొక్కిసలాటలో నాయుడు బాబు మృతి చెందాడని, అతని స్నేహితుని ద్వారా తమకు సమాచారం అందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. బోర్ వెల్స్ లో పనిచేస్తున్న మృతుడు నాయుడు బాబు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా అందరికీ సుపరిచితమైన నాయుడు బాబు మృతితో పెద్ద బొడ్డేపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వేడుకగా డైట్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



భీమునిపట్నం, జనవరి 9, మేజర్ న్యూస్ :గోదా కళ్యాణం నిర్వహించి జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో చాత్రోపాధ్యాయులు ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. సంప్రదాయ సంక్రాంతి పల్లె కళను డైట్ లోకి తీసుకువచ్చి గంగిరెద్దులు వేషం, రంగవల్లులు, సోదిమ్మ కథలు, చిలక జోస్యం, డప్పులోళ్ళ సంబరం మొదలగు పండగ అంశాలన్నీ ప్రదర్శించి పండగ శోభను డైట్లో కనువిందుగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ పండుగలను, వాటి చారిత్రక విశేషాలను నేటి తరానికి, భవిష్యత్ తరానికి అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కాబట్టి చాత్రోపాధ్యాయులు ఈ అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవడానికి నిర్వహించిన కార్యక్రమాలు ప్రశంసదాయకంగా ఉన్నాయని అన్నారు. జరిగిన ఈ వేడుకల్లో అధ్యాపకు సీనియర్ అద్యాపకులు ఎల్. సుధాకర్, జి. జి. ఎస్. నాగేశ్వరరావు, అధ్యాపకులు మాధవి, మహాలక్ష్మి , త్రినాధరావు, నీలిమ తదితరులు పాల్గొన్నారు.



# జెకెహై స్కూల్లో ముగ్గుల పోటీలు

## - బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ ఆర్ వి జయకుమార్




ఆరిలోవ, జనవరి 9 (మేజర్ న్యూస్ ): జె.కె.హైస్కూల్ సెక్టార్ -7 ఎంవీపీ నందు సంక్రాంతి సంబరాలు లో భాగంగా పాఠశాల విద్యార్థినులచే ముగ్గుల పోటీ పాఠశాల ఆవరణం నందు యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు . విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో హాజరై ఉత్సాహంగా పోటీలో పాల్గొని ముగ్గుల ప్రాధాన్యతను వివరిస్తూ , ప్రత్యేకంగా భౌతిక శాస్త్ర , గణిత శాస్త్ర సాంకేతికాలు , సూత్రాలను రంగు , రంగు డిజైన్లతో ముగ్గులు వేసి అబ్బుర పరచి అందరినీ ఆకట్టుకున్న విధముగా ముగ్గులు వేసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. జయకుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు ఎస్.పద్మ , సి.జ్యోతి , ఎన్. కృష్ణకుమారి , సెల్వీ , కె. అనిల్ కుమార్ , టి. సాయికుమార్ , వి. త్రినాథ్ , కె . లక్ష్మణ్ పాల్గొన్నారు .మొదటి బహుమతి : బి. దేవిశ్రీ , కె. వర్షిణి , బి. డిషిత రెండవ బహుమతి : బి.రూపశ్రీ , .సిహెచ్ నాగమణి, ఎం. అక్షయ , కె . విజయలక్ష్మి మూడవ బహుమతి : డి . గీతిక, బి .స్నేహ , జె . లావణ్య , కన్సోలేషన్ : పి.భవ్య , ఆర్.పూజిత , మరియు అమర శృతి పాల్గొన్నారు.

# చినబంటుపల్లి పాఠశాలలో సంక్రాంతి శోభ.!

## పాఠశాల హెచ్ ఎం రాంబాబు ఆధ్వర్యం లో..!

మెరకముడిదాం జనవరి 9 మేజర్ న్యూస్. చినబంటుపల్లి యుంపి యుపి పాఠశాల సంక్రాంతి పండుగ రాకముందే సంక్రాంతి శోభను సంతరించుకుంది. సంక్రాంతి పండగ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు విద్యార్థులు తో బోగి మంటలు వేయించడం తో పాటు రంగవల్లులు వేయించి సంక్రాతి పండగ ఆవశ్యకతను తెలియజేశారు. విద్యార్థిని,విద్యార్థులు తో తప్పిట గుళ్ళు, కోలాటం ప్రదర్శించారు.ఈ సందర్భంగా హెచ్.యం రాంబాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుఖశాంతులతో, భోగభాగ్యాలతో కలగాలనిని ఆకాక్షించారు. జి. అప్పల నాయుడు , ఆర్. నారాయణ రావు, కె.. శ్రీదేవి, కె.త్రివేణి వి.మోహన రావు తదిరతులు పార్గొన్నారు.








# బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు విరమించుకోవాలి

నక్కపల్లి(మెజార్ న్యూస్):మండలం లో రాజయ్యపేట ప్రాంతంలో ఏర్పాటు తలపెట్టిన బల్బ్ డ్రగ్స్ పార్క్ కొరకు విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు విరమించుకోవాలని నక్కపల్లి మండలం రాజయ్యపేటలో మత్స్యకారులు ఈరోజు నిరసన వ్యక్తం చేయడం చేసారు.ఇక్కడ భూములు కోల్పోయిన రైతులు, మత్స్యకారులు కళ్ళగీత కార్మికులు, దళితులు, కూలీలు ఇక్కడ బలి డ్రగ్స్ పార్క్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అందులో భాగంగానే నిన్న అన్ని గ్రామాల్లో నిరసన వ్యక్తం చేయడం జరిగిందనీ ఇప్పటికైనా ప్రభుత్వం మత్స్యకారులు రైతులు కూలీలు యొక్క మనోభావాలు, అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామ నీ తెలపారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు పునరాలోచించి బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో 18 సంవత్సరాల నిండిన వారికి 25 లక్షలు, కంపెనీల యొక్క ప్రభావానికి ఉపాధి కోల్పోతున్నటువంటి మత్స్యకారులు, కూలీలకు ఇతర పేదలకు 15 లక్షల రూపాయలు ప్యాకేజీ ఇవ్వాలని,



నిర్వాసితులు కోరిన దగ్గర పునరావాసం కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాజయ్యపేటలో ఈరోజు నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్, సిపిఎం రాజయ్యపేట శాఖ కార్యదర్శి ఎం. మహేష్ బాబు, నాయకులు బైరాగిరాజు, బాపూజీ, సోమేశ్వరరావు, భూలోక, తాతాజీ, రాజు, రాజన్న, జగదీష్, కాశి రావు, చంటి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఘటనలో మరణించిన బొడ్డేటి నాయుడు కుటుంబానికి అండగా

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



తిరుపతి, జనవరి 9, మేజర్ న్యూస్ : తిరుపతి ఘటనలో మరణించిన టీడీపీ నాయకుడు బొడ్డేటి నాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. బొడ్డేటి నాయుడు 1983 నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా కొనసాగుతూ పార్టీకి అనేక సేవలు



అందించారని గుర్తు చేశారు.మృతదేహం తిరుపతిలో త్వరగా పోస్టుమార్టం పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు విజయ్ గారు చేపట్టారు. నర్సీపట్నం తరలించేందుకు బొడ్డేపల్లి వార్డుకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలను పంపించి అవసరమైన ఏర్పాట్లు చేయించారు. పోస్టుమార్టం పూర్తి అయిన తర్వాత, మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా తిరుపతి నుండి నర్సీపట్నం తరలించారు. స్మశానవాటికలో అంతిమ కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు టిడిపి నాయకులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు రాజుల నాయుడు, దసరథ్, రూత్తల కృష్ణ పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలను పర్యవేక్షించిన కమిటీ

పార్వతీపురం, జనవరి 09, మేజర్ న్యూస్ :జిల్లా బాలల సంరక్షణ పర్యవేక్షణ కమిటీ పార్వతిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టులో గల ప్రభుత్వ బాల సంరక్షణ కేంద్రాలను సందర్శించడం జరిగింది. బాలసదనం శిశు గృహాలను జిల్లా బాల సంరక్షణ అధికారి పర్యవేక్షణ కమిటీ సందర్శించి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా ప్రస్తుతం ఆయా బాలల సంరక్షణ కేంద్రాలు పనితీరు, రికార్డుల నిర్వహణ అంశాల గురించి నిశితంగా



పరిశీలించడం జరిగింది. జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ బి. వి.రవికుమార్ , బాలల సంరక్షణ నడుపుతున్న ఇన్చార్జులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ భాగంలో బాలలు న్యాయ చట్టం 2015 ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న కారణంగా నిబంధనలు కనుగుణంగా ఇక్కడ ఏర్పాట్లు ఉన్నాయో లేదో పరిశీలించడం కోసం రావడం జరిగింది. అలాగే బాలల సంరక్షణ కేంద్రాలలో ప్రతి గదులను పరిశుభ్రంగా ఉంచుతున్నారో లేదో చూడడం జరిగింది. అదేవిధంగా ఈ సంరక్షణ కేంద్రంలో మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్ ను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయమని చెప్పారు. ఇందులో పని చేసే స్టాఫ్ కి పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కమిటీలు డిస్టిక్ ప్రొహిబిషన్ ఆఫీసర్ బి.వి. రవికుమార్, బి. శ్రీనివాసరావు– చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఏ. సత్యనారాయణ – జిల్లా బాలల సంరక్షణ అధికారి, ఎన్. ప్రసాదరావు – ప్రొటెక్షన్ ఆఫీసర్, పి.శ్రీధర్ – లీగల్ కం ప్రొహిబిషన్ ఆఫీసర్ ఈ పర్యవేక్షణ కమిటీలో పాల్గొనడం జరిగింది.

# పండగ వేళల్లో జర భద్రం: సిఐ



చీపురుపల్లి జనవరి 9 మేజర్ న్యూస్ : సంక్రాంతి పండగ సెలవుల నేపథ్యంలో దూరప్రాంతాలకు వెళ్ళే వారి ఇండ్లను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సీఐ జి శంకర్రావు కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళే వారు వారి ఇళ్లల్లో విలువైన బంగారం, నగదు తదితర వస్తువులను ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చీపురుపల్లి సర్కిల్ పరిధిలో సంక్రాంతి సెలవుల్లో భాగంగా దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు కూడా దొంగతనాల నివారణకు తమ వంతు సహకారం పోలీసులకు అందించాలన్నారు. సర్కిల్ పరిధిలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక బృందాలతో గస్తీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేకించి గ్రామాల శివార్లలో ఒంటరిగా వున్న గృహ సముదాయాల యాజమాన్యాలు పండగ సెలవుల రీత్యా సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు జరిపితే వారి యొక్క పూర్తి సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో అందించాలన్నారు. ఊరు శివారులో ఒక్కో కుటుంబం నివసించే వారి వివరాలను కూడా స్థానిక స్టేషన్లో ఇవ్వాలన్నారు. దొంగతనాల నివారణలో భాగంగా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రత్యేకించి సంక్రాంతి వేడుకల్లో భాగంగా కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే వారి పై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. రహస్యంగా ఎక్కడైనా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సిఐ కోరారు. సంక్రాంతి వేడుకలను ప్రతి ఒక్క ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ప్రమాదాలకు గురి కావడం వలన పండగ సమయంలో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంటుందని, అటువంటి చర్యలకు ఏ ఒక్కరూ పాల్పడకూడదని ఆయన కోరారు. ప్రత్యేకించి పండగ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన, రికార్డులు లేని వాహనదారుల పైన, మద్యం సేవించి వాహనం నడిపిన, మైనర్లు వాహనాలు నడపడం పట్ల పోలీసులు బృందాల వారీగా తనిఖీలు నిర్వహిస్తారన్నారు. తనిఖీల్లో పట్టుబడిన వారికి చట్టరీత్యా చర్యలు తప్పవని సిఐ తెలిపారు.

# సర్వీస్ సర్టిఫికేట్ కోసం పాట్లు

## చక్రం తిప్పుతున్న క్రింది స్థాయి ఉద్యోగి...?



పార్వతిపురం రూరల్ జనవరి 9 (మేజర్ న్యూస్)బీ స్టాఫ్ నర్స్ సర్వీస్ సర్టిఫికెట్ల కోసం ఉద్యోగం చేస్తున్న ఏఎన్ఎంలు పడరాని పాట్లు పడుతున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రంలో గల డిఎంహెచ్ఓ ఆఫీస్ లో కోసం ఎదురుచూస్తున్నారు. అయితే డిఎంహెచ్ఓ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు పూర్తి వివరాలు అవగాహన లేకపోవడంతో కిందిస్థాయి ఉద్యోగిగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ అరుణ్ కుమార్ చక్రం తిప్పుతూ సర్వీస్ సర్టిఫికెట్ లో ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నట్లు మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తులు చివరి తేదీ కావడంతో సర్వీస్ సర్టిఫికెట్ లేకపోవడంతో ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం 106 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు సర్వీసు ఉన్న ఉద్యోగిల్లో తీవ్ర ఇబ్బందులు చూస్తున్నారు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న అరుణ్ కుమార్ లంచాలు తీసుకొని ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని పరోక్షంగా వారు ఆరోపిస్తున్నారు. గురువారం సాయంత్రం అయినప్పటికీ కూడా ఉద్యోగులకు సర్వీస్ సర్టిఫికెట్లు అందకపోవడం బాధాకరం. పండుగ రోజు రావడంతో సెలవు ప్రకటించినప్పటికీ సకాలంలో ఉద్యోగులకి సర్వీస్ సర్టిఫికెట్లు పంపిణీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

## గిరిజనులకు ఆదాయ మార్గాలపై

# అవగాహన సదస్సు

గొలుగొండ మేజర్ న్యూస్ : కొయ్యూరు మండలం, అంతాడ గ్రామ పంచాయతీ కేంద్రంలో రేవతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ వి ఎస్ ఆర్ ప్రసాదు లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ




అధ్యక్షులు వి అప్పారావు ఆధ్వర్యంలో గంధం అగ్రో ఫుడ్స్ సహకారంతో ఈ ప్రాంతంలో విరివిగా పండే జీడి పండులు, జీడి పిక్క ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడం ద్వారా రైతులకు ఆదాయం పెంచే కార్యక్రమాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంధం అగ్రో ఫుడ్స్ సిఇఓ గంధం లక్ష్మి సునీత పాల్గొని అవగాహన సదస్సు లో మాట్లాడుతూ గిరిజనులు వ్యవసాయ రంగంలో ఆదాయ మార్గాల లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు దీనికి సంస్థ అన్ని విధాల తోడ్పాటును అందిస్తుందని దానిని గిరిజన ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆమె కోరారు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ప్రభుత్వ అధికారుల సలహాలు సూచనలతో మా వంతు



సహకారం అందిస్తామన్నారు. ఇందులో గ్రామ మహిళలు, రైతులు, యువత పాల్గొని గంధం అగ్రో ఫుడ్స్ ద్వారా అందించే సలహాలను భవిష్యత్తులో పాటిస్తామని, ఇంకా ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుర్ల చందరరావు, మాజీ సర్పంచ్ సాలేబు సన్యాసిరావు, సిపిఐ నేత మాజీ సర్పంచ్ ఇరవాడ దేముడు, గంధం అగ్రో ఫుడ్స్ కో ఆర్డినేటర్ రమేష్, బిజెపి జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షులు అరిమెల రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రీమల చందరరావు, సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి, సమరసతా సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారక్ సెగ్గె సన్యాసిరావు, బచ్చుల లక్ష్మణరావు, మహిళలు, రైతులు, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానానికి

# యువత అంగీకారం

చీపురుపల్లి జనవరి 9 మేజర్ న్యూస్: మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పలువురు యువకులు స్వచ్ఛంద అవయవదానానికి అంగీకారం తెలుపుతూ అంగీకార పత్రాలను అందజేశారని ఆ సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు తెలిపారు. అవయవ దానం అనే బృహత్తర కార్యక్రమంలో మేము సైతం సిద్ధమంటూ వారి అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చి సంతకాలు చేసిన శేషపు శ్రీ సాయి, మండల చైతన్య, ముత్త పవన్ కళ్యాణ్, పెద్ది వెంకటేష్, బి సాయి రెడ్డి, పి నందినీలను ఈ సందర్భంగా గోవిందరాజులు అభినందించారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పట్ల యువతలో మరింత చైతన్యం రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అవయవ దాన కార్యక్రమానికి స్వచ్ఛందంగా యువత ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

